SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 140 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | ఆదివారం 09-08-2026

## చంద్రబాబు సర్కార్ నిర్ణయం మహిళలు, చిన్నారులకు చీకటి రోజు

### రాజకీయ ఈర్ష్యతో 'దిశ' రద్దు దురదృష్టకరం

- మహిళల భద్రతకు అత్యంత రక్షణగా నిలిచిన వ్యవస్థ
- మహిళలు, చిన్నారులపై నేరాలు, దర్యాప్తులో జాప్యం, న్యాయ ప్రక్రియలో ఆలస్యం వంటి సమస్యలకు పరిష్కారం
- ఫోన్‌లో ఎస్‌వోఎస్ బటన్ నొక్కినా, ఫోన్‌ను ఐదు సార్లు షేక్ చేసినా పోలీసులకు సమాచారం



మహిళల భద్రతలో దేశానికే దిశా నిర్దేశం చేసిన 'దిశ'ను ఉపసంహరించుకుంటూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. చంద్రబాబు మంత్రివర్గం తీసుకున్న ఈ నిర్ణయాన్ని రాష్ట్రంలో మహిళలు, చిన్నారులకు ఒక చీకటి రోజుగా అభివర్ణించారు. మహిళల భద్రతకు అండగా నిలిచిన ఒక సమగ్ర రక్షణ వ్యవస్థను మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీవే క్షుద్ర రాజకీయాలు!



జలాల్లో కేంద్రమైనా, రాష్ట్రమైనా నష్టం కలిగించేలా వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదు

జిఆర్ఎంబి సమావేశం ఎజెండాను ఒప్పుకున్నారా? ఈ సమావేశానికి హాజరవుతారా? హాజరైతే తెలంగాణ ప్రజల తరపున ఏం చెప్తారు? ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.

జిఆర్ఎంబీ సమావేశం ఎజెండాను ఒప్పుకున్నారా? ఈ సమావేశానికి హాజరవుతారా? హాజరైతే తెలంగాణ ప్రజల తరపున ఏం చెప్తారు? మిగతా 2లో

## డిగ్రీలతో పాటు దేశం కోసం ఏదైనా చేయాలనే కలను మోసుకెళ్తున్నారు

### నేనేం బాబా బాగేశ్వర్‌ను కాదు, కానీ..!

- ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో బాబా బాగేశ్వర్ పేరును ప్రస్తావించిన ప్రధాని
- 3,000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీల ప్రదానం, ప్రతిభావంతులకు పురస్కారాలు
- ప్రతిభావంతులైన విద్యార్థినుల సంఖ్య పెరగాలంటూ సరదాగా వ్యాఖ్య



ప్రధాని నరేంద్ర మోదీ నేడు ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు బాబా బాగేశ్వర్ (ధీరేంద్ర కృష్ణ శాస్త్రి) పేరును ప్రస్తావించి సభలో నవ్వులు పూయించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, వారి మనసులోని ఆలోచనలను సరదాగా ఊహించి చెప్పారు."మీరంతా ఈ రోజు ఇక్కడ సమావేశమయ్యారు. కానీ, మిగతా 2లో

## 'తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేస్తాం..'



- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేస్తామని పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావు స్పష్టం చేశారు.
- ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోమని, ఒంటరిగానే తెలంగాణలో పోటీకి దిగుతామన్నారు.
- రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై చర్చించినట్లు పేర్కొన్నారు. ' తెలంగాణలో అధికారంలోకి రావడం కోసం రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నాం.

ఢిల్లీ: తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేస్తామని పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావు స్పష్టం చేశారు. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోమని, మిగతా 2లో

## సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు

### జిల్లా నీటిపారుదల సలహా మండళ్ల పునరుద్ధరణ

- ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- వరి సాగులో అప్రమత్తంగా ఉండాలి: మంత్రి ఉత్తమ్
- సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.
- భూసేకరణ, R&R కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు.
- నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు.
- పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు.
- మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు.
- 2.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణే లక్ష్యమని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు.



సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, **R&R** కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. శనివారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. మిగతా 2లో

## వెల్లంపల్లిని వైసీపీ నేతలే పుచ్చిపోయిన వంకాయలతో కొడతారు



- విజయవాడ పశ్చిమ టీడీపీ ఇన్‌ఛార్జిగా ప్రమాణ స్వీకారం చేసిన బుద్దా వెంకన్న
- వెల్లంపల్లిని ఊసరవెల్లి అన్న వెంకన్న
- శత్రువుపైకి వెళ్లేందుకు పది అడుగులు ముందే ఉంటానని హెచ్చరిక

వైసీపీ నేత, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌పై టీడీపీ నేత బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బుద్దా నేడు ప్రమాణ స్వీకారం చేశారు. ఇదే సమయంలో ఆయన జన్మదిన వేడుకలను టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ... వెల్లంపల్లి రాజకీయ నాయకుడు కాదని, పైరవీలు చేసుకునే పైరవీల నాయకుడని తీవ్రంగా విమర్శించారు. నియోజకవర్గాన్ని గతంలో తీవ్రంగా చిన్నాభిన్నం చేశారని, రాజకీయ ఊసరవెల్లి అయిన మిగతా 2లో

## చర్చలకు సిద్ధం.. కానీ లొంగిపోయే ప్రసక్తే లేదు

- ఆంక్షలతో తమను లొంగదీసుకోలేరన్న ఇరాన్ అధ్యక్షుడు
- అంతర్జాతీయ సమస్యలపై చర్చలకు ఎప్పుడూ సిద్ధమేనని స్పష్టీకరణ
- అణు కార్యక్రమం పేరుతో ఆంక్షలు విధిస్తున్నారని ఆగ్రహం
- ఆసియా దేశాలతో బంధం బలోపేతంపై దృష్టి పెట్టామన్న పెజెష్కియాన్



అమెరికా సహా పాశ్చాత్య దేశాలు విధిస్తున్న ఆర్థిక, దౌత్యపరమైన ఆంక్షలపై ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తీవ్రంగా స్పందించారు. శాంతియుత చర్చలకు తాము ఎల్లప్పుడూ సిద్ధమే అయినా, బలవంతపు ఆంక్షలు, బెదిరింపులతో తమను లొంగదీసుకోవచ్చని భావిస్తే అది అపోహే అవుతుందని ఆయన తేల్చి చెప్పారు. ప్రపంచ దేశాలతో పరస్పర గౌరవంతో కూడిన మిగతా 2లో

## అభివృద్ధి చేయగానే ప్రజలు ఓట్లు వేయరు.. నా అనుభవంతో చెబుతున్నా

- అభివృద్ధికి, ఓట్లకు సంబంధం లేదని కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్య
- తన నియోజకవర్గంలోని ఓ గ్రామంలో జరిగిన అనుభవాన్ని పంచుకున్న వైనం
- కోట్లు ఖర్చుపెట్టి అభివృద్ధి చేసినా.. ఎన్నికల్లో మెజారిటీ భారీగా తగ్గిపోయిందని వెల్లడి



ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి.. అభివృద్ధి చేస్తే ప్రజలు గెలిపిస్తారా? వారి సమస్యలు తీరిస్తే ఓట్లు వేస్తారా? అనే అంశంపై తన రాజకీయ అనుభవాన్ని రంగరించి ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. అభివృద్ధి చేసినంత మాత్రాన ఎన్నికల్లో గెలుస్తామనుకోవడం పొరపాటని, ఓట్లు మానవ సంబంధాలపై ఆధారపడి ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. తన సొంత నియోజకవర్గంలో ఎదురైన ఒక సంఘటనను మిగతా 2లో

## కుర్చీ కోసం సొంత పార్టీ కార్యకర్తలనే బలితీసుకుంటున్నారు



- రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్నామని మంత్రి సవిత అన్నారు.
- ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో, సీఎం చంద్రబాబు విజన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారం, నారా లోకేశ్ కష్టంతో రాష్ట్రం ముందుకు సాగుతోందని తెలిపారు.
- గత ప్రభుత్వంలో నిలిచిపోయిన అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు.

రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్నామని మంత్రి సవిత అన్నారు. మిగతా 2లో

## చేసిన మంచిని చెప్పకపోతే, తప్పుడు ప్రచారమే నిజమనుకుంటారు


### గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి

- టీడీపీ యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం శిక్షణా తరగతులు
- గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కేడర్‌కు చంద్రబాబు పిలుపు
- ప్రభుత్వ పథకాలు, మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచన
- డీఎస్సీపై ప్రతిపక్షం చేసిన దుష్ప్రచారాన్ని సమర్థంగా ఎదుర్కొన్నామని వెల్లడి
- పార్టీలో క్రమశిక్షణ తప్పితే జీరో టాలరెన్స్ విధానం ఉంటుందని హెచ్చరిక
- ప్రతి ఎన్నికలోనూ గతంలో కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్య నిర్దేశం
- ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో 'గొడ్డలి పార్టీ' చేస్తున్న కుట్రలు, దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.
- తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు.




ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో 'గొడ్డలి పార్టీ' చేస్తున్న కుట్రలు, దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మిగతా 2లో

## డీఎస్సీపై సీబీఐ విచారణ చేపట్టే వరకు నిరసనలు ఆగవు'



- ఏపీ డీఎస్సీలో అవకతవకలపై సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు మాజీ మంత్రి ఆర్కే రోజా.
- చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ ఎందుకు నోరు విప్పడం లేదన్నారు.

ఏపీ డీఎస్సీలో అవకతవకలపై సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు మాజీ మంత్రి ఆర్కే రోజా. చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ ఎందుకు నోరు విప్పడం లేదన్నారు. మిగతా 2లో

## చర్చలకు సిద్ధం.. కానీ లొంగిపోయే ప్రసక్తే లేదు

సంబంధాలనే కోరుకుంటున్నామని, అయితే తమ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు.టెహ్రాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. "ఇరాన్ ఏ దేశంతోనూ యుద్ధాన్ని గానీ, ఉద్రిక్తతలను గానీ కోరుకోవడం లేదు. ప్రాంతీయ, అంతర్జాతీయ వివాదాలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవడానికి మేం ఎల్లప్పుడూ సిద్ధం" అని తెలిపారు. అయితే, చర్చల పేరుతో ఏకపక్ష నిబంధనలు రుద్దాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. "ఆంక్షలు, బెదిరింపుల ద్వారా ఇరాన్‌ను లొంగదీసుకోవచ్చని ఎవరైనా భావిస్తే అది వారి భ్రమే అవుతుంది" అని ఆయన వ్యాఖ్యానించారు.ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని విస్తరిస్తోందన్న ఆరోపణలతో అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఈయూ) గత కొన్నేళ్లుగా ఆ దేశంపై కఠిన ఆర్థిక ఆంక్షలు విధిస్తున్న విషయం తెలిసిందే. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్‌పై ఒత్తిడి మరింత పెరుగుతోంది. ఈ క్రమంలో, దేశ ప్రయోజనాల విషయంలో కఠినంగా ఉంటామని పెజెష్కియాన్ అంతర్జాతీయ సమాజానికి స్పష్టమైన సందేశం ఇచ్చారు.బాహ్య ఒత్తిడిని తట్టుకునేందుకు స్వయం సమృద్ధి సాధించడం, చైనా, రష్యా వంటి ఆసియా దేశాలతో వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారిస్తున్నామని అధ్యక్షుడు పెజెష్కియాన్ తెలిపారు. పాశ్చాత్య దేశాలతో ఆంక్షల నుంచి ఉపశమనం కావాలంటే అది సమానత్వ ప్రాతిపదికన జరిగే చర్చల ద్వారానే సాధ్యమవుతుందని ఆయన పునరుద్ఘాటించారు

## అభివృద్ధి చేయగానే ప్రజలు ఓట్లు వేయరు..
## నా అనుభవంతో చెబుతున్నా

ఉదాహరణగా చూపుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.తన సొంత నియోజకవర్గమైన పీలేరులోని 'మంచాలమంద' అనే మారుమూల గ్రామం గురించి కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. "ఆ గ్రామానికి 9 కిలోమీటర్ల వరకు సరైన రోడ్డు ఉండేది కాదు. 1989లో ఎమ్మెల్యే అయినా, 2002 వరకు నేను ఆ ఊరికి వెళ్లలేకపోయాను. దాదాపు 800-900 ఓట్లున్న ఆ గ్రామానికి కాలినడకన వెళ్లాల్సి వచ్చేది. అక్కడ ప్రజలకు సరైన ఇళ్లు, సాగునీటి వసతులు కూడా లేవు" అని నాటి పరిస్థితులను గుర్తుచేసుకున్నారు.2004లో ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ఆయన తెలిపారు. "ఆ ఒక్క గ్రామానికే 500 ఇళ్లు మంజూరు చేశాం. 4 వేల ఎకరాలకు సాగునీరు అందించేలా రెండు చెక్‌డ్యామ్‌లు నిర్మించాం. కోటి రూపాయల ఖర్చుతో 9 కిలోమీటర్ల రోడ్డు వేశాం. దీంతో గ్రామానికి బస్సు సౌకర్యం కూడా వచ్చింది. అంతేకాకుండా, ఎంపీపీ పదవిని కూడా ఆ గ్రామస్థులకే ఇచ్చాం" అని తాను చేసిన అభివృద్ధి పనులను వివరించారు.అయితే, ఎన్నికల ఫలితాలు మాత్రం ఆశ్చర్యపరిచాయని ఆయన అన్నారు. "ఇంత అభివృద్ధి చేయకముందు జరిగిన ఎన్నికల్లో ఆ గ్రామంలో మాకు 300 ఓట్ల మెజారిటీ వచ్చింది. కానీ, ఇన్ని పనులు చేశాక జరిగిన ఎన్నికల్లో కేవలం 30 ఓట్ల మెజారిటీ మాత్రమే వచ్చింది" అని కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. దీనిపై తాము విశ్లేషణ చేసుకోగా అసలు కారణం తెలిసిందన్నారు. "మాతో ఉంటూ ఆ గ్రామానికి చెందిన కొందరు స్థానిక నేతలు ఆర్థికంగా ఎదిగారు. వారిపై మిగిలిన గ్రామస్థుల్లో అసూయ పెరిగింది. మాకు ఓటు వేస్తే ఆ నేతలకు పేరు వస్తుందని భావించిన ప్రజలు, వారిని దెబ్బ తీయాలనే ఉద్దేశంతో నాకు వ్యతిరేకంగా ఓటు వేశారు" అని అసలు విషయం చెప్పారు.రాజకీయాల్లో గెలుపునకు ఫార్ములా ఏమీ ఉండదని, ఇది చేస్తే గెలుస్తాం, అది చేస్తే ఓడిపోతాం అని చెప్పలేమని ఆయన అభిప్రాయపడ్డారు. అంతిమంగా భగవంతుడి అనుగ్రహం ఉండాలని, రాజకీయాల్లో ఆ భగవంతుడు ఓటరు మహాశయులేనని వ్యాఖ్యానించారు. ఓటర్లు తలచుకుంటేనే గెలుస్తామని, లేదంటే ఓడిపోతామని తన రాజకీయ అనుభవ సారాంశాన్ని ఆయన పంచుకున్నారు.

## 'తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేస్తాం..'

ఒంటరిగానే తెలంగాణలో పోటీకి దిగుతామన్నారు.ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌తో తెలంగాణ నేతల సమావేశం అనంతరం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై చర్చించినట్లు పేర్కొన్నారు. ' తెలంగాణలో అధికారంలోకి రావడం కోసం రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నాం. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా అధికారంలోకి వస్తాం. పశ్చిమ బెంగాల్ తరహాలో తెలంగాణలో అధికారంలోకి వస్తాం. కీలక నేతలు మా పార్టీలో చేరేందుకు సమయం కోసం వేచి చూస్తున్నారు. పార్టీ నేతల మధ్య విభేదాలు లేవు... భేదాభిప్రాయాలు మాత్రమే ఉన్నాయి. ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ అధ్యక్షుడు తెలంగాణకు వస్తారు. ప్రజా సమస్యలపై పోరాటానికి రాష్ట్ర ప్రభుత్వం యుద్ధం చేస్తాం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయింది. కలిసి పోరాటం చేయాలని నితిన్ నబీన్ నిర్దేశం చేశారు. అసెంబ్లీ సమావేశాలు తర్వాత ఎంపీ , ఎమ్మెల్యేలతో కలిసి మరోసారి సమావేశం అవుతాం. రాష్ట్రంలో అధికారం రావడానికి రోడ్ మ్యాప్ తయారు చేయాలని ఆదేశించారు. 937 మండలాలలో పార్టీని బలోపేతం చేస్తున్నాం. చాలా మంది నేతలు మా పార్టీలో చేరేందుకు రెడీగా ఉన్నారు' అని తెలిపారు.

## వెల్లంపల్లిని వైసీపీ నేతలే
## పుచ్చిపోయిన వంకాయలతో కొడతారు

వెల్లంపల్లిని త్వరలోనే ఆయన సొంత పార్టీ నాయకులే పుచ్చిపోయిన వంకాయలతో కొడతారని ఎద్దేవా చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, టీడీపీ నేతలను లక్ష్యంగా చేసుకుని పిచ్చి మాటలు మాట్లాడితే సహించేది లేదని బుద్దా వెంకన్న హెచ్చరించారు. పార్టీ కోసం నాలుగడుగులు వెనక్కి తగ్గినా, శత్రువు పైకి వెళ్లేందుకు పది అడుగులు ముందుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, పొలిట్ బ్యూరో సభ్యుడు షరీఫ్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కుర్చీ కోసం సొంత
## పార్టీ కార్యకర్తలనే బలితీసుకుంటున్నారు

శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో, సీఎం చంద్రబాబు విజన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారం, నారా లోకేశ్ కష్టంతో రాష్ట్రం ముందుకు సాగుతోందని తెలిపారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. గతంలో 151 సీట్లతో అధికారంలో ఉండి రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైసీపీ ఒక 'గొడ్డలి పార్టీ', 'క్రిమినల్ పార్టీ' అంటూ వ్యాఖ్యానించారు.గొడ్డలి పార్టీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి.. కుర్చీ కోసం సొంత పార్టీ కార్యకర్తలను, నేతలనే బలితీసుకుంటున్నారని మంత్రి తెలిపారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య నుంచి సుధాకర్, అమర్‌నాథ్ గౌడ్, దళిత బిడ్డ డోర్ డెలివరీ ఘటనలే గత ప్రభుత్వ అరాచకాలకు నిదర్శనమన్నారు. దేవరపల్లిలో మునేశ్వరరావు, పలాసలో దానయ్య యాదవ్, పెంటపాడులో సింగయ్య, కడపలో దస్తగిరి, మాచర్లలో చెన్నారెడ్డి, ఇబ్రహీంపట్నంలో భార్గవ్ బాధితులుగా మారారని చెప్పుకొచ్చారు. పలాసాలో చనిపోయిన నిరుపేద కూలి దానయ్య యాదవ్ కుటుంబాన్ని పరామర్శించని జగన్, హత్య చేసిన వారిని వెళ్లి పరామర్శించడం దారుణమని మండిపడ్డారు. 44 ఏళ్ల నిరుపేద బీసీ బాధితుడు దానయ్య యాదవ్ చనిపోతే 'వయసైపోయింది' అని జగన్మోహన్ రెడ్డి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు.పదవులు అనుభవించడానికి అవినాశ్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, జోగి రమేష్, అంబటి రాంబాబులకు వయసు అడ్డురాలేదా అని మంత్రి ప్రశ్నించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఒకసారి నిజ నిజాలు ఆలోచించుకోవాలని.. పాము పడగ నీడన బతుకుతున్నారని తెలిపారు. వైసీపీ నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం కార్యకర్తలను బలిపీఠం ఎక్కిస్తున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి 'నా బడుగు బలహీన వర్గాలు' అని ఓట్లు వేయించుకుని, అధికారంలోకి వచ్చాక తీవ్రంగా ఇబ్బంది పెట్టారన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు బీసీలకు అండగా ఉన్నది తెలుగుదేశం పార్టీయే అని పేర్కొన్నారు. తొలి సంతకంతోనే మెగా డీఎస్సీ అమలు చేసి, కులమతాలకు అతీతంగా ఎంతోమంది బీసీ, బడుగు బలహీన వర్గాల యువతకు ఉద్యోగాలు అందించామని వెల్లడించారు. బీసీలను బ్యాక్‌బోన్‌గా మారుస్తూ ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత స్పష్టం చేశారు.

## డీఎస్సీపై సీబీఐ విచారణ చేపట్టే వరకు నిరసనలు ఆగవు'

మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని మండిపడ్డారు.వైఎస్సార్‌సీపీ రాష్ట్ర పిలుపు మేరకు మెగా డీఎస్సీ అక్రమాలపై నగరిలో మూడో రోజు రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. మాజీ మంత్రి ఆర్కే రోజా ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు జరుగుతున్నాయి. నగరి రిలే నిరాహారదీక్షకు తిరుపతి, చిత్తూరు జిల్లాలు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ..'మెగా డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం. మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి. ప్రధాని మోదీ ఏపీలో జరుగుతున్న పరిణామాలపై వెంటనే దృష్టి పెట్టాలి, చర్యలు తీసుకోవాలి. మెగా డీఎస్సీని దగా చేశారు. మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వకుండా అనర్హులకు ఉద్యోగం ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ దీక్షా శిబిరాలపై వెన్నుపోటు పార్టీ నేతలు దాడులు చేస్తున్నారు. బూతులు తిడుతూ, కోడి గుడ్లతో దాడులు చేస్తున్నారు. లంచాలు దండుకుని ఇష్టం వచ్చిన వారికి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఫీజు రియింబర్స్‌మెంట్ ఇ?వ్వకుండా పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. యువతకు అండగా నిలబడి వైఎస్సార్‌సీపీ పోరాడుతుంది' అని తెలిపారు.అనంతరం, భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తిరుపతిలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపడుతాం. సీబీఐ విచారణ చేపట్టే వరకూ నిరసనలు ఆగవు అని వ్యాఖ్యానించారు.

# సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు

పత్తిపాక రిజర్వాయర్‌ను ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. పత్తిపాకతో కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని పేర్కొన్నారు.

రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి..

2.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణే లక్ష్యమని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక డీపీఆర్ సిద్ధం చేస్తామని తెలిపారు. 96 శాతం పూర్తైన రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. రోళ్లవాగుతో 15 వేల ఎకరాల చివరి ఆయకట్టుకు నీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. భూసేకరణ, టెండర్లు, అనుమతులను సమాంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పెండింగ్ సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని సూచించారు. తదుపరి సమీక్షకు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ తప్పనిసరని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు నీరందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు జిల్లా నీటిపారుదల సలహా మండళ్లను తక్షణమే పునరుద్ధరిం చాలని నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అటవీశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి మంత్రి ఉత్తమ్ శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ప్రతి పంట కాలానికి ముందు, పంట సీజన్‌లో ఈ మండళ్లు తప్పనిసరిగా సమావేశం కావాలని సూచించారు. జలాశయాల్లో నీటి నిల్వలు, భవిష్యత్ నీటి ప్రవాహాలు, స్థానిక వర్షపాతం, తాగునీటి అవసరాలు, ఆయకట్టు పరిస్థితులను సమీక్షించి ఏయే పంటలు వేయాలో రైతులకు శాస్త్రీయ సూచనలు ఇవ్వాలన్నారు. శనివారం నుంచే సలహా మండళ్ల సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు.

వరి వద్దు.. ప్రత్యామ్నాయ పంటలే మేలు..

నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాజెక్టుల కింద వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటలను రైతులు సాగు చేయవద్దని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఒకసారి నీరు అందినా పంటల తర్వాతి దశలో నీరు అందించడంపై అనిశ్చితి నెలకొందని.. అందువల్ల ప్రతి ఆయకట్టులో ఎంత సాగునీరు అందించగలమో, ఎక్కడ నీటి పరిమితులు ఉన్నాయో కలెక్టర్లు, అధికారులు రైతులకు ముందే తెలియజేయాలని ఆదేశించారు.నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు ఆశించిన స్థాయికి చేరుకోనందున ఆయా ఆయకట్టు ప్రాంతాల్లో తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. వచ్చే వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే అవసరమైన నీటి నిల్వలను పరిరక్షించాలని గ్రామీణ నీటిసరఫరా శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతుల ప్రయోజనాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ జిల్లా నీటిపారుదల సలహా మండళ్లను తక్షణమే పునరుద్ధరించాలనిరాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అటవీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులతో కలిసి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నీటిపారుదల, వ్యవసాయ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర సంబంధిత వర్గాలతో కూడిన జిల్లా నీటిపారుదల సలహా మండళ్లు ప్రతి పంట కాలానికి ముందు, పంట సీజన్‌లో తప్పనిసరిగా సమావేశమై జలాశయాల నీటి నిల్వలు, ఆశించదగిన నీటి ప్రవాహాలు, స్థానిక వర్షపాతం, తాగునీటి అవసరాలు, కమాండ్ ఏరియాల్లోని సాగు పరిస్థితులను సమగ్రంగా సమీక్షించి రైతులకు శాస్త్రీయమైన, విశ్వసనీయమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు.ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వీలైన జిల్లాల్లో రేపటి నుంచే నీటిపారుదల సలహా మండళ్ల సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ మండళ్లు కేవలం నీటి విడుదలలపై నిర్ణయాలు తీసుకునే వేదికలు మాత్రమే కాకుండా రైతులు ఏ పంట వేస్తే భవిష్యత్తులో నష్టపోకుండా ఉంటారో ముందుగానే తెలియజేసే బాధ్యతాయుతమైన వ్యవస్థగా పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న జలాశయాల నీటి నిల్వలు, రుతుపవనాల మిగిలిన కాలంలో వర్షపాతం అంచనాలను పరిశీలిస్తే అత్యంత జాగ్రత్తతో పంటల ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

# చేసిన మంచిని చెప్పకపోతే, తప్పుడు ప్రచారమే నిజమనుకుంటారు

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు. కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకే ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి. అలా చేయకపోతే, తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే ప్రమాదం ఉంటుంది. అందుకే చిన్నపాముకైనా పెద్ద కర్రతో కొట్టాలి. గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి" అని స్పష్టం చేశారు. ఇటీవల డీఎస్సీ పరీక్షల నిర్వహణలో గొడ్డలి పార్టీ దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నించిందని, అయితే దానికి ప్రభుత్వం గట్టిగా కౌంటర్లు ఇవ్వగలిగిందని గుర్తుచేశారు. "పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగలేదని మేము వాస్తవాలు చెప్పడం వల్లే.. గొడ్డలి పార్టీ మినహా కొన్ని ఇతర పార్టీలకు చెందిన నేతలు కూడా తప్పులు జరగలేదని బహిరంగంగా చెబుతున్నారు. ఇప్పుడు అదే డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన టీచర్లే గొడ్డలి పార్టీ తీరును తప్పుపడుతూ ఆందోళనలు చేపట్టారు" అని చంద్రబాబు వివరించారు.ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి వాస్తవాలు ప్రజల ముందు ఉంచితే, కుట్రలను వారే ఛేదిస్తారని అన్నారు. దీనికి కర్నూల్‌లో టీచర్లు గొడ్డలి పార్టీకి వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనే నిదర్శనమని తెలిపారు. మంచి పనులు చేస్తే ప్రజలు సహకరించి భాగస్వాములు అవుతారనడానికి భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవమే ఉదాహరణ అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇటీవలే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చానని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వ్యవస్థలను గాడిలో పెడుతూ సంక్షేమం-అభివృద్ధిని సమంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.పార్టీ క్రమశిక్షణపై మాట్లాడుతూ, సాధారణ కార్యకర్త నుంచి అగ్ర నాయకుడి వరకు అందరికీ పార్టీనే సుప్రీం అని చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యకర్తలను పట్టించుకోని వారిని, పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వెళ్లే వారి విషయంలో 'జీరో టాలరెన్స్' పాటిస్తామని హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తాను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నానని అన్నారు. గొడ్డలి పార్టీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా, ప్రతి బూత్‌లోనూ గత ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రభుత్వ అధికారి, ప్రజాప్రతినిధి, నాయకుడి ప్రవర్తన ఓట్లపై ప్రభావం చూపుతుందని, యూనిట్, క్లస్టర్ ఇంఛార్జ్‌లకు, మండల అధ్యక్షులకు తగిన గౌరవం దక్కేలా చూస్తామని హామీ ఇచ్చారు.టీడీపీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇన్‌ఛార్జిలకు శిక్షణా తరగతులను నిర్వహించారు. శిక్షణా తరగతులకు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. ప్రభుత్వ పథకాలు, పార్టీ కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. కార్యకర్తల్లో నాయకత్వం పెంపొందించడానికే శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకోవాలని.. ప్రభుత్వం చేసే మంచిని ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రభుత్వం చేసిన మంచిని చెప్పుకోకుంటే తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే ప్రమాదం ఉంటుందన్నారు. చిన్న పాముకైనా పెద్ద కర్రతో కొట్టాలని... గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని నిర్దేశించారు.డీఎస్సీ పరీక్షల నిర్వహణలో గొడ్డలి పార్టీ దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నించిందని.. దానికి గట్టిగా కౌంటర్లు ఇవ్వగలిగామని సీఎం వెల్లడించారు. డీఎస్సీ పరీక్ష నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగలేదని చక్కగా చెప్పగలిగామన్నారు. కాబట్టే... గొడ్డలి పార్టీ మినహా కొన్ని పార్టీలకు చెందిన నేతలు ఎలాంటి తప్పులు జరగలేదని బహిరంగంగానే చెబుతున్నారని తెలిపారు. డీఎస్సీ ద్వారా రిక్రూటైన టీచర్లే ఇవాళ(శనివారం) గొడ్డలి పార్టీ తీరును తప్పుపడుతూ ఆందోళన చేపట్టారన్నారు. ప్రభుత్వం చేసే మంచిని ప్రజలకు వివరించగలిగితే... గొడ్డలి పార్టీ కుట్రలను ప్రజలే అడ్డుకుంటారని చెప్పారు. మంచి పనులు చేస్తే ప్రజలు సహకరించి భాగస్వాములు అవుతారనే దానికి భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవమే నిదర్శనమన్నారు.పారదర్శకంగా వ్యవహరించి.. వాస్తవాలు చెబితే ప్రజలే కుట్రలను ఛేధిస్తారనడానికి కర్నూలులో గొడ్డలి పార్టీకి వ్యతిరేకంగా టీచర్ల ఆందోళనే ఉదాహరణ అని సీఎం తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇటీవలే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చానన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా... వ్యవస్థలను గాడిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. సాధారణ కార్యకర్తకైనా, పార్టీ అగ్రనాయకుడికైనా పార్టీనే సుప్రీం అని అన్నారు. ఏయే నియోజకవర్గాల్లో ఏమేం జరుగుతున్నాయనే అంశాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నానని తెలిపారు. కార్యకర్తలను పట్టించుకోని వారిని.. పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వెళ్లే వారి విషయంలో జీరో టాలరెన్స్ అని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదన్నారు. ఏ ఎన్నికలు జరిగినా... ప్రతి బూత్‌లోనూ గడిచిన ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువే రావాలని సూచించారు. ప్రభుత్వ అధికారి, ప్రజాప్రతినిధి, నాయకుడి ప్రవర్తన ఓట్లపై చాలా ప్రభావం చూపుతుందన్నారు. యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, మండల అధ్యక్షులకు గౌరవం దక్కేలా చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు కానీ అంత రాజకీయ ముసుగులో వారు నేరాలు చేస్తున్నారని ఆగ్రహి ంచారు. డీఎస్సీపై చేస్తున్న రాద్ధాంతాన్ని కూడా అందరు గమనిస్తున్నారని తెలిపారు. అన్ని విషయాలు డీఎస్సీపై మనం ప్రజలకు వివరించామని అన్నారు. వైసీపీ నేతలు కోర్టులతో కూడా చీవాట్లు పడ్డారని విమర్శించారు. అయినా వైసీపీ నేతలు యాగీ చేస్తున్నారని ఆగ్రహించారు. డీఎస్సీపై వైసీపీ నేతలు ఇప్పుడు ధర్నాలు చేయడం ఏంటి? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. వైసీపీ నేతలకు అసలు రిజర్వేషన్ల గురించి తెలియదని విమర్శించారు. డీఎస్సీలో హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్లపై.. అందరికీ తెలపాల్సిన బాధ్యత మంత్రులదేనని ఆదేశించారు.

# చంద్రబాబు సర్కార్ నిర్ణయం మహిళలు, చిన్నారులకు చీకటి రోజు

రాజకీయ ఈర్ష్య తో నిర్వీర్యం చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. మంత్రి వర్గం తక్షణమే ఆ నిర్ణయాన్ని ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. 'దిశ'ను నిర్వీర్యం చేయడం కాదు.. మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వానికి హితవు పలుకుతూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో శుక్రవారం పోస్టు చేశారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..'దిశ'ను ఉపసంహరించుకుంటూ చంద్రబాబు ప్రుభుత్వం తీసుకున్న నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు, చిన్నారులకు ఒక చీకటి రోజు. మహిళల భద్రతకు అండగా నిలిచిన ఒక సమగ్ర రక్షణ వ్యవస్థను రాజకీయ ఈరఈ?ష్యతో నిర్వీర్యం చేయడం అత్యంత దురదృష్టకరం. మహిళలు, చిన్నారులపై నేరాలు, దర్యాప్తులో జాప్యం, న్యాయ ప్రక్రియలో ఆలస్యం వంటి సమస్యలకు పరిష్కారంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 'దిశ'ను తీసుకొచ్చింది.నేరం జరగకుండా నిరోధించడం నుంచి, నేరం జరిగితే వెంటనే స్పందించడం, బాధితులకు రక్షణ, వేగంగా దర్యాప్తు, ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ, చార్జిషీటు, ప్రత్యేక కోర్టుల ద్వారా సత్వర న్యాయం వరకు ఒక సమగ్ర వ్యవస్థను నిర్మించాం. మహిళలు ప్రమాదంలో ఉన్నప్పుడు ఫోన్‌లో ఎస్‌ఓఎస్ బటన్ నొక్కినా, ఫోన్‌ను ఐదు సార్లు షేక్ చేసినా నిమిషాల వ్యవధిలో పోలీసులు స్పందించే వ్యవస్థ తీసుకొచ్చాం. 1.51 కోట్ల మంది 'దిశ' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. 'దిశ' ద్వారా వచ్చిన 31,607 అత్యవసర కాల్స్‌ను అప్పట్లో మా ప్రభుత్వంలో పోలీసులు పరిష్కరించారు. 18 ప్రత్యేక మహిళా పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేశాం. ప్రతి గ్రామ, వార్డు సచివాలయంలో మహిళా పోలీసును అందుబాటులోకి తీసుకొచ్చి 13,500 మందితో క్షేత్ర స్థాయి భద్రత, రిపోర్టింగ్ వ్యవస్థను నిర్మించాం. 900 ద్విచక్ర వాహనాలు, 163 నాలుగు చక్రాల వాహనాలతో ప్రత్యేక పెట్రోలింగ్ ఏర్పాటు చేశాం. నేరస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకునే అవకాశం లేకుండా ఈ కేసుల దర్యాప్తులో శాస్త్రీయ ఆధారాలకు ప్రాధాన్యం ఇస్తూ ఆరు నగరాల్లో ఫోరెన్సిక్ వ్యవస్థను బలోపేతం చేశాం. సత్వర విచారణ కోసం 13 ప్రత్యేక పోక్సో కోర్టులు, 12 మహిళా ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేశాం. 2,17,467 మంది లైంగిక నేరస్తుల వివరాలతో ప్రత్యేక డేటా బేస్‌ను రూపొందించాం. అందుకనే 'దిశ' విజయవంతంగా మహిళలకు, చిన్నారులకు గొప్ప భద్రతా సేవలను అందించింది. 2017లో మహిళలపై నేరాల దర్యాప్తుకు సగటున 156 రోజులు పట్టగా, 2022 నాటికి అది 28 రోజులకు తగ్గించగలిగారు. 164 అత్యాచారం కేసులు, 378 లైంగిక నేరాల కేసుల్లో కేవలం 7 రోజుల్లోనే ఛార్జిషీట్లు దాఖలు చేశారు. తీవ్రమైన కేసుల్లో 51 శాతానికిపైగా నిందితులను 48 గంటల్లోపు అరెస్టు చేశారు. గతంలో డీఎన్ఏ నివేదికలకు నెలలు పట్టేది. 'దిశ' ఫోరెన్సిక్ వ్యవస్థతో వాటిని రోజుల్లోనే అందించే పరిస్థితి తీసుకొచ్చాం. 214 కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డాయి. మే 2024 నాటికి మహిళలపై నేరాలు 27 శాతం తగ్గాయి. వార్షిక సగటు కేసులు 14,338 నుంచి 10,426కు తగ్గాయి. ఇదీ 'దిశ' ఇచ్చిన భరోసా.. ఇవీ 'దిశ' సాధించిన ఫలితాలు.

# డిగ్రీలతో పాటు దేశం కోసం ఏదైనా చేయాలనే కలను మోసుకెళ్తున్నారు

మీ మనసుల్లో ఎన్నో ఆలోచనలు మెదులుతూ ఉంటాయి. నేనేం బాబా బాగేశ్వర్‌ను కాదు, కానీ మీ మదిలో ఏముందో ఊహించగలను. కొందరు భవిష్యత్తు గురించి, మరికొందరు జీతాల గురించి, ఇంకొందరు కొత్త నగరంలో కొత్త జీవితం గురించి, మరికొందరు స్టార్టప్‌ల గురించి ఆలోచిస్తుండవచ్చు" అని మోదీ వ్యాఖ్యానించడంతో విద్యార్థులు, అధ్యాపకులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో 3,000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "ఈ రోజు మీ కుటుంబ సభ్యులు ఎంత గర్వపడుతున్నారో, నేను కూడా మీ గురించి అంతే గర్విస్తున్నాను. మీరు కేవలం డిగ్రీలు అందుకోవట్లేదు, దేశం కోసం ఏదైనా సాధించాలనే కలను ముందుకు తీసుకెళుతున్నారు" అని విద్యార్థులను అభినందించారు. ప్రతి ఒక్కరి మార్గం, కలలు వేర్వేరుగా ఉన్నప్పటికీ, ఐఐటీలో చేరిన మొదటి రోజు నుంచి ఈ స్నాతకోత్సవం వరకు సాగిన ప్రయాణం ప్రతి ఒక్కరిలో సంతృప్తిని నింపుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అకడమిక్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రెసిడెంట్స్ గోల్డ్ మెడల్, డైరెక్టర్స్ గోల్డ్ మెడల్ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలను ప్రధాని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన సరదాగా స్పందిస్తూ.. "ప్రతిభావంతులైన విద్యార్థుల్లో కొంతమంది ఆడపిల్లలు ఉంటే బాగుండేది. క్షమించాలి, కొందరు కాదు, చాలామంది ఉండాలి" అని వ్యాఖ్యానించడంతో సభలో మరోసారి నవ్వులు విరిశాయి.అనంతరం ఐఐటీ సోనిపట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'పరం ప్రజ్ఞ' అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హై-పెర్ఫార్మెన్స్ సూపర్ కంప్యూటింగ్ కేంద్రాన్ని ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సదుపాయం ఏఐ, డేటా సైన్స్, అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ రంగాల్లో ఐఐటీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. జీవితంలో వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు క్యాంపస్ జీవితం, స్నేహితులు, గురువులు ఎప్పటికీ గుర్తుండిపోతారని మోదీ విద్యార్థులకు సూచించారు.ఎల్లకాలం స్ఫూర్తిదాయకమని కొనియా డారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన సిద్ధాంతకర్త, స్వయంపాలన స్వాప్నికుడు 'సర్' జయంతిని పురస్కరించుకొని 'ప్రత్యేక పోరు'లో ఆయనతో ఉన్న అనుబంధాన్ని కేసీఆర్ నెమరేసుకున్నారు.

# ఎన్నికలకు సిద్ధంకండి.. ప్రతి ఇంటి వద్ద కనీసం 3 నిమిషాలు ఉండండి

కనీసం 3 నిమిషాలైనా గడిపి, వైసీపీ ప్రభుత్వ విధ్వంసాన్ని, కూటమి ప్రభుత్వం తెచ్చిన సంక్షేమాన్ని క్షుణ్ణంగా వివరించాలని స్పష్టం చేశారు. ఈ ఉదయం మంత్రులతో నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ మేరకు సూచించారు.ఇదే సమావేశంలో అసెంబ్లీ వ్యూహంపైనా చర్చించారు. రాష్ట్రంలో ఉన్న ఎల్-నినో పరిస్థితులపై అసెంబ్లీ వేదికగా ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సూచించారు. జలాశయాల్లోకి నీరు చేరుతుండటం కొంత ఊరటని చ్చినప్పటికీ... ప్రభుత్వం వైపు నుంచి తొలి ప్రాధాన్యత తాగునీటి సరఫరాకే ఇవ్వాలని, ఆ తర్వాత పశుగ్రాస కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి శాసనసభను సరైన వేదికగా మలుచుకోవాలని మంత్రులకు పిలుపునిచ్చారు.రాష్ట్ర కేబినెట్ సమావేశానికి ముందు విద్యుత్, ఐటీ, సమాచార శాఖల మంత్రి నారా లోకేశ్ (ఛీుతీు ఞాశీసవంప్ర) మంత్రులతో ప్రత్యేకంగా బ్రేక్ ఫాస్ట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీల ప్రధానంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాల్సిన ప్రజా సమస్యలపై మంత్రులకు ఆయన కీలక దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. ఎన్నికలు అనుకున్న సమయానికే జరుగుతాయని స్పష్టం చేశారు. ఇప్పటి నుంచే అంతా సమాయత్తం కావాలని మంత్రులకు పిలుపునిచ్చారు.ఇక స్థానిక పోరులో మెజారిటీ స్థానాలను కూటమి అభ్యర్థులే కైవసం చేసుకునేలా పక్కా స్కెచ్‌తో ముందుకెళ్లానని సాగాలని నారా లోకేశ్ సూచించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి ప్రచారంపై ప్రత్యేక మార్గదర్శకాలను విడుదల చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసం, అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరిగి ఏ విధంగా గాడిలో పెట్టిందనే విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ప్రచారంలో భాగంగా నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటి వద్ద కనీసం 3 నిమిషాలైనా ఉండి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షుణ్ణంగా వివరించాలని దిశానిర్దేశం చేశారు.కాగా, ఇదే సమావేశంలో అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాల్సిన ముఖ్యమైన అంశాలపై కూడా ఈ భేటీలో సుదీర్ఘ చర్చ జరిగింది. రాష్ట్రంలో నెలకొన్న ఎల్-నినో పరిస్థితులను సభ వేదికగా ప్రజలకు వివరిద్దా మని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీవే క్షుద్ర రాజకీయాలు!

ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన కేటీఆర్.. ఈ విషయంలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలి. ..తెలంగాణ ఉద్యమ స్థాయిలో ఈ జల ఉద్యమం వస్తది అన్నారు.తెలంగాణ నీటి హక్కులకు మించిన మరో ప్రాధాన్యత మా పార్టీకి లేదు. నదీ జలాల్లో కేంద్రమైనా, రాష్ట్రమైనా నష్టం కలిగించేలా వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదు.కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని తెలంగాణకు నీటి వాటాల్లో అన్యాయం చేస్తే, తెలంగాణ ఉద్యమానికి మించి మరొక ఆందోళన తెలంగాణలో వస్తుంది. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే ఎజెండాను ఒప్పుకొని ఎలా మీటింగ్‌కి హాజరవుతుంది? ,ప్రభుత్వానికి సిగ్గు ఉంటే... ఈ ప్రభుత్వానికి సమావేశానికి ఎలా హాజరవుతారో ప్రభుత్వం చెప్పాలి అన్నారు.తెలంగాణ వ్యతిరేకి ఆదిత్యనాథ్ దాస్ ని సలహాదారుగా పెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సిగ్గుమాలిన చర్య. తెలంగాణలో ఒక్క ఇంజనీర్ కూడా లేరా?..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చెప్పుచేతల్లోకి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది. చంద్రబాబు చెప్పుచేతల్లో రేవంత్ రెడ్డి నడుస్తున్నాడు. రేవంత్ రెడ్డికి సిగ్గుంటే ఆదిత్యనాథ్ దాస్ ని తొలగించాలి.నీళ్లు, నిధులు, నియామకాలతో కొట్లాడిన తెలంగాణలో మరోసారి నీళ్ల దోపిడీకి తెలంగాణ గురవుతున్నది. ఇదే జరిగితే కచ్చితంగా బిఆర్ఎస్ మరోసారి నీళ్ల కోసం ఆందోళన చేయాల్సి వస్తుంది. నదుల నుంచి పక్క రాష్ట్రం నీళ్లు ఎత్తిపోసుకుంటే... ముఖ్యమంత్రికి కనీసం సోయి లేదు. మేము లక్షల మంది రైతులతో వెళ్లి పంపులు ఆన్ చేస్తామంటేని ఈరోజు పంపులని మహబూబ్నగర్ జిల్లాలో ప్రారంభించింది కాంగ్రెస్ ప్రభుత్వం..మహహబూబ్ నగర్ జిల్లా అని, మా పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డికి పాలమూరు నీళ్లు ఇచ్చే సోయి లేదు అన్నారు.మహబూబ్ నగర్ బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డికి నీళ్లు ఇచ్చే సోయి లేదు. వర్షాలు పడి పక్క రాష్ట్రం నీళ్లు ఎత్తి పోసుకుంటే ముఖ్యమంత్రికి కనీసం సోయి లేదు.

# అనాధ పిల్లలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన డాక్టర్. శంకర్ శర్మ




**కల్లూరు, ఆగస్టు 08, (సీమకిరణం న్యూస్):** కర్నూలు నగరంలోని బాలాజీ నగర్ లో ఉన్న కీర్తన హ్యాపీ హోమ్ లో ఉన్న అనాధ పిల్లలరు డాక్టర్ శంకర్ శర్మ నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ విజయ్, పద్మ దంపతులు నిర్వహిస్తున్న అనాధశరణాలయం నిర్వహించడం హర్షంచదగ్గ విషయం అన్నారు. ఎలాంటి ఆధారం లేకుండా నలవై మంది పిల్లలను పోషించడం గొప్ప విషయం అన్నారు. ఇలాంటి అనాధశరణాలయాలకు తనవంతు సహాయం చేశానన్నారు. ధనవంతులు వారికి తోచినంత సహాయసహకారాలు ఇలాంటి వారికి అందించాలని కోరారు. తనవంతు గా నెల రోజులకు సరిపోయే బియ్యం, కందిపప్పు, సన్ ఫ్లవర్ ఆయిల్ ప్యాకిట్లు అందిచానని భవిష్యత్తులో కీర్తన హ్యాపీ హోమ్ కి తనవంతు సహాయం అందిస్తానని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. హోమ్ లో ఉండే పిల్లలు భవిష్యత్తు లో మంచి ఉద్యోగాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా విజయ్ దంపతులను డాక్టర్. శంకర్ శర్మ అభినందించారు.

# మీడియాకు ఇక స్మార్ట్ అక్రిడిటేషన్




క్యూఆర్ కోడ్ డిజిటల్ పాస్‌తో క్షణాల్లో జర్నలిస్టుల గుర్తింపు

నకిలీ మీడియా పాస్‌లకు చెక్..

పారదర్శకంగా, వేగంగా ధ్రువీకరణ

**నెల్లూరు క్రైమ్, ఆగస్టు 08, (సీమకిరణం న్యూస్) :** మీడియా ప్రతినిధుల గుర్తింపు ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగవంతంగా, సురక్షితంగా మార్చేందుకు నెల్లూరు ఎస్పీ డా. అజిత వెజెండ్ల క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ మీడియా అక్రిడిటేషన్ వ్యవస్థను ప్రారంభించారు. ప్రత్యేక క్యూఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ పాస్ ద్వారా జర్నలిస్టుల వివరాలను క్షణాల్లో ధ్రువీకరించే సదుపాయం కల్పించారు. ఈ విధానం ద్వారా నకిలీ మీడియా పాస్‌లకు అడ్డుకట్ట పడటంతో పాటు, అసలైన మీడియా ప్రతినిధులను సులభంగా గుర్తించే అవకాశం ఉంటుంది. మీడియా మిత్రుల అభ్యర్థన మేరకు సోమవారం కూడా నెల్లూరులోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో క్యూఆర్ కోడ్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇదే తరహా స్మార్ట్ మీడియా అక్రిడిటేషన్ విధానాన్ని త్వరలో తిరుపతిలోనూ ప్రారంభించనున్నట్లు సమాచారం.

# డీఎస్సీ అక్రమాలపై 'సమరం'.. మూడు రోజుల రిలే దీక్షలు

నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

సోమవారం భారీ ర్యాలీ.. పెద్దఎత్తున తరలిరావాలని నిరుద్యోగ యువతకు పిలుపు




**పత్తికొండ, ఆగస్టు 08, (సీమకిరణం న్యూస్) :** డీఎస్సీలో జరిగిన అక్రమాలు, మోసాలను ప్రజలకు వివరిస్తూ వైఎస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన మూడు రోజుల రిలే నిరాహార దీక్షలు ముగిశాయి. తుగ్గలి, మద్దికెర మండలాల పార్టీ నాయకులతో కలిసి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ దీక్షా శిబిరాన్ని సందర్శించి, నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. ఈ సందర్భంగా కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ.. డీఎస్సీలో జరిగిన అక్రమాలు, మోసాలను ప్రజలకు వివరించేందుకే గత మూడు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. దీక్షలకు సంఘీభావం తెలిపిన సీపీఐ, ఏఐవైఎఫ్, న్యాయవాదులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డీఎస్సీలో జరిగిన అక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లామని, నిరుద్యోగ యువతీ యువకులకు న్యాయం జరిగే వరకు వారి తరఫున నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజా ఉద్యమాలు చేపట్టి నిరుద్యోగ యువతకు వైఎస్ఆర్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. సోమవారం నిర్వహించనున్న భారీ ర్యాలీలో నిరుద్యోగ యువతీ యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పిలుపునిచ్చారు.

# పీఎఫ్‌పై కేంద్ర ప్రభుత్వం సూపర్ న్యూస్.. ఇకపై రూ.25 వేలు.. త్వరలో నిర్ణయం..!




పీఎఫ్ గరిష్ట వేతన పరిమితి ప్రస్తుతం రూ.15 వేలుగా ఉంది. అయితే దీనిని రూ.25 వేలకు పెంచేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. చివరిగా 2014లో వేతన పరిమితి పెంచారు. ఇప్పుడు 12 ఏళ్ల తర్వాత కేంద్రం సవరించేందుకు సిద్ధమవుతోంది. త్వరలోనే కేబినెట్ ఆమోదముద్ర వేయనుంది. దేశంలో ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు చేసేవారికి ఊరట కలిగించేలా కేంద్ర ప్రభుత్వం కొత్త నిర్ణయానికి శ్రీకారం చుడుతోంది. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్(ఈపీఎఫ్) పథకం పరిధిని మరింత విస్తరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటివరకు పీఎఫ్ కనీస శాలరీ లిమిట్ రూ.15 వేలు మాత్రమే ఉంది. దీంతో రూ.15 వేలు శాలరీ ఉన్నవారు ఖచ్చితంగా పీఎఫ్‌లో చేరాల్సి ఉంటుంది. ఆ పైన వేతనం పొందేవారు స్వచ్ఛంధంగా ఇందులో చేరవచ్చు. యజమాని, ఉద్యోగి అంగీకారంతో పీఎఫ్ పరిధిలో చేరవచ్చు. దీంతో అధిక జీతం పొందేవారు పీఎఫ్ ప్రయోజనాలకు దూరమవుతున్నారు. దీంతో పీఎఫ్ వేతన పరిమితిని పెంచాలనే డిమాండ్లు ఎప్పటినుంచో వినిపిస్తుండగా.. ఇప్పుడు కేంద్రం ఎట్టకేలకు దిగొచ్చింది.

### రూ.25 వేలకు వేతన పరిమితి పెంపు..!

పీఎఫ్ శాలరీ లిమిట్‌ను రూ.25 వేలకు పెంచేందుకు కేంద్ర ఆర్థికశాఖ ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. అయితే కేంద్ర ఆర్థికశాఖ ఈ ప్రతిపాదనను కేబినెట్ ముందు ఉంచనుంది. కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన తర్వాత కొత్త వేతన పరిమితి అమల్లోకి వస్తుంది. వేతన పరిమితి పెంచడం వల్ల చాలామంది ఉద్యోగులు పెన్షన్ పరిధిలోకి రానున్నారు. రిటైర్మెంట్ తర్వాత ప్రతీనెలా పెన్షన్ ప్రయోజనాలు అందుకోనున్నారు. వేతన పరిమితి పెరగడం వల్ల పెన్షన్ కూడా పెరుగుతుంది. ప్రస్తుత వేతన పరిమితి రూ.15 వేలుగా ఉండటంతో.. 12 శాతం చొప్పున లెక్కిస్తే రూ.1800 కట్ అవుతుంది. దీని ప్రకారం పెన్షన్ చెల్లింపులు లెక్కిస్తారు. పెన్షన్ = (సగటు జీతం ఇ సర్వీసు కాలం)/70 ప్రాతిపదికన పెన్షన్ లెక్కిస్తారు.

### 10 ఏళ్ల సర్వీసుకు ఎంత పెన్షన్ వస్తుంది..

ఒక వ్యక్తి 10 ఏళ్లు ఉద్యోగం చేస్తే ప్రస్తుతం ఉన్న రూ.15 వేల వేతన పరిమితి ప్రకారం రూ.2,143 పెన్షన్ వస్తుంది. అదే రూ.25 వేలకు పెంచితే రూ.3,571కి పెరుగుతుంది. ఇక 20 ఏళు ఉద్యోగం చేసినవారికి ప్రస్తుతం రూ.4,714 అందుతుంది. రూ.25 వేలకు పెరిగే రూ.7,857కు పెన్షన్ అమౌంట్ పెరుగుతుంది. ఇక 30 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసినవారికి ప్రస్తుత రూ.15 వేల లిమిట్ ప్రకారం రూ.6,857 అందుతుంది. రూ.25 వేలకు పెరిగితే రూ.11,429కి పెరుగుతుంది. వేతన పరిమితి పెరగడం వల్ల పెన్షన్ అమౌంట్ కూడా పెరగనుంది. దీని వల్ల రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ ప్రతీ నెలా అధిక మొత్తంలో పొందవచ్చు. అయితే ప్రస్తుతం కనీస పెన్షన్ రూ.వెయ్యిగా ఉండగా.. దీనిని రూ.5 వేలకు పెంచాలనే డిమాండ్లు ఉద్యోగాల సంఘాల నుంచి వినిపిస్తోంది. అయితే దీనిపై కేంద్రం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదరు. భవిష్యత్తులో దీనిపై కూడా నిర్ణయం తీసుకోవచ్చు.

# ఘనంగా ఏపీ హెచ్ హెచ్ఈఏ 10వ వార్షికోత్సవ వేడుకలు

100 మంది సభ్యులతో ప్రారంభమై.. 1000మందికి పైగా చరిత్ర సృష్టించిన ఏకైక అసోసియేషన్ "ఏపీ హెచ్ హెచ్ఈఏ"

-ఏపీ జేఏసీ చైర్మన్,ఏపీఎన్ జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏ విద్యాసాగర్









**నెల్లూరు, ఆగస్టు 08,(సీమకిరణం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండి క్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 2016లో 100 మందితో ప్రారంభమైందని.. నేటికీ అసోసియేషన్ లో సభ్యులు వెయ్యి మందికి చేరుకొని ఒక బలమైన అసోసియేషన్ గా పేరు పొందడమే కాకుండా క్రమశిక్షణకు,నిబద్ధతకు మారుపేరైన ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండీ క్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అని ఆంధ్రప్రదేశ్ జేఏసీ చైర్మన్,ఆంధ్రప్రదేశ్ ఏపీఎన్ జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ విద్యాసాగర్ కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండి క్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 10వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నెల్లూరు నగరంలోని టౌన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ 10వ వార్షికోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయోవృత్తుల సహాయక సంస్థ చైర్మన్ గడుపుటీ నారాయణస్వామి, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, ఆంధ్రప్రదేశ్ జేఏసీ చైర్మన్,ఆంధ్రప్రదేశ్ ఏపీఎన్ జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివీ రమణ,ఏపీఎన్ జీజీవో అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు బి వెంకటేశ్వర్లు, కార్యదర్శి జి రామకృష్ణ విచ్చేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారందరికీ శాలవాలతో ఘనంగా సత్కరించి ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండి క్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులందరూ ఘన స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండి క్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 10వ వార్షికోత్సవం సందర్భంగా పలు రకాల క్రీడలలో విజయం సాధించిన క్రీడాకారులకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా ప్రశంస పత్రంతో పాటు మెడల్ అందజేసి.. శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ జేఏసీ చైర్మన్,ఆంధ్రప్రదేశ్ ఏపీఎన్ జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ విద్యాసాగర్ మాట్లాడుతూ అసోసియేషన్ 2016లో ప్రారంభించినప్పుడు మొదటి వార్షికోత్సవానికి రావడం జరిగిందని.. మరల 10వ వార్షికోత్సవం సభకు తను రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఏమైనా సమావేశాలు నిర్వహించుకోవాలంటే.. ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఏపీ ఎన్జీవో కార్యాలయాలు ఎప్పుడు తలుపులు తెరిసే ఉంటాయని.. ఈ అవకాశాన్ని ఆంధ్రప్రదేశ్ హి యరింగ్ హ్యాండి క్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పలు సమస్యలను అసోసియేషన్ సభ్యులు తన దృష్టికి తీసుకొని వచ్చారని.. ఈ సమస్యలన్నీ ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి.. ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హి యరింగ్ హ్యాండి క్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ కన్నా,నెల్లూరు జిల్లా అధ్యక్షులు బి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి టి గంగాధర్,పలు జిల్లాల అధ్యక్షులు,కార్యదర్శులు, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# యూపీఐ ఛార్జీలపై కేంద్రం ప్రభుత్వం క్లారిటీ.. కేవలం వారికి మాత్రమే విధింపు...





యూపీఐ ఛార్జీలపై కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. సామాన్యులు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపింది. ఎప్పటిలాగే ఉచితంగా వ్యాపారులు, సామాన్య వినియోగదారులు యూపీఐ లావాదేవీలు చేసుకోవచ్చని స్పష్టం చేసింది. కేవలం పరిమిత వ్యాపారులకు మాత్రం నిర్దిష్ట మొత్తంలో ఛార్జీలు విధిస్తామని పేర్కొంది. యూపీఐ లావాదేవీలకు ఛార్జీలు విధించడంపై కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. వినియోగదారులపై ఎలాంటి ఛార్జీలు ఉండవని స్పష్టం చేసింది. వ్యాపారులపై కూడా ఎలాంటి భారం ఉండదని తెలిపింది. ఒక నిర్దిష్ట పరిమితికి మించిన కొన్ని వ్యాపార లావాదేవీలకు మాత్రమే నామమాత్రపు రుసుంలు వర్తిస్తాయని స్పష్టం చేసింది. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సి అవసరం లేదని కేంద్రం చెప్పుకొచ్చింది. వ్యక్తిగత లావాదేవీలన్నీ ఎప్పటిలాగే ఉచితంగా చేసుకోవచ్చంది. ఈ మేరకు ఆగస్ట్ 8వ తేదీన కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. కొన్ని పరిమిత వ్యాపార లావాదేవీలకు మాత్రమే ఎండీఆర్ ఛార్జీలు వర్తిస్తాయని పేర్కొంది. డెబిట్, క్రెడిట్ కార్డు లావాదేవీలపై సాధారణంగా విధిస్తున్న ఎండీఆర్ ఛార్జీల కంటే యూపీఐ లావాదేవీలకు కొంతమంది వ్యాపారులకు విధించే రుసుంలు తక్కువగానే ఉంటాయని కేంద్ర ఆర్థికశాఖ తెలిపింది. వ్యాపారులకు అత్యధిక యూపీఐ లావాదేవీలు ఉచితంగానే కొనసాగుతాయంది. ఎండీఆర్ ఛార్జీలను ప్రవేశపెడితే కేవలం పరిమితి ఆధారంగా ఉంటుందని, అందరిపై గుడ్డిగా విధించే అవకాశం ఉండదని క్లారిటీ ఇచ్చింది. అయితే ఎప్పటినుంచి ఎండీఆర్ ఛార్జీలను విధిస్తారనే దానిపై స్పష్టతిచ్చింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (చీూజ×) ఆధ్వర్యంలోని ఖూ×, సర్వీసెస్ స్టీరింగ్ కమిటీ వీణ=ను ప్రవేశపెట్టాలా వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకుంటుంది. ఒకవేళ ప్రవేశపెడితే ఎలా అనేది ప్రకటిస్తుంది. యూపీఐ చెల్లింపుల్లో తదుపరి దశకు చేరువలో భారత్ ఉందని, గ్రామీణ ప్రాంతాలకు కూడా ఈ చెల్లింపుల వ్యవస్థను విస్తరించాలంటే స్వయం సమృద్ధి చెందాలని ఆర్థికశాఖ వెల్లడించింది. పోటీతత్వాన్ని కొనసాగించడానికి, దాని నిరంతర విస్తరణకు మద్దతు ఇవ్వడానికి స్థిరమైన, సరసమైన ఖూ× పర్యావరణ వ్యవస్థ చాలా ముఖ్యమని ఆర్థిక శాఖ తెలిపింది. చెల్లింపులు, పరిష్కార వ్యవస్థల చట్టానికి ప్రతిపాదించిన సవరణ యూపీఐ సురక్షితంగా, సరసమైనదిగా, సమ్మిళితంగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చూసేందుకు ఉద్దేశించబడిందని స్పష్టం చేసింది. కాగా 2016-17లో యూపీఐ వ్యవస్థ ప్రారంభమైంది. దీంతో ఆన్‌లైన్ చెల్లింపుల్లో ఇది ఒక ముఖ్యమైన భాగంగా మారిపోయింది. జులై 2026లో ఏఖంగా రూ.29.9 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయి. ప్రస్తుతం 11 దేశాల్లో యూపీఐ అమల్లో ఉంది. మరిన్ని దేశాలు యూపీఐతో భాగస్వామ్యం అయ్యేందుకు ముందుకొస్తున్నాయి.

# వామ్మో.. వారం రోజుల్లో బంగారం ధర ఒకేసారి ఎంత పెరిగిందో తెలుసా.. కొనడం కష్టమే..

వారం రోజుల్లో బంగారం ధర ఒకేసారి భారీగా పెరిగింది. జనవరి తర్వాత అత్యధిక పెరుగుదలను నమోదు చేసింది. జనవరిలో ఆల్ టైం రికార్డ్ సృష్టించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత తగ్గుతూ వస్తోండగా.. ఈ నెలలో 6 శాతం మేర పెరిగాయి. బంగారం ధరలు పెరుగుతూ వస్తోన్నాయి. గత వారం రోజుల్లో గోల్డ్ రేట్లు అమాంతం పెరుగుదలను నమోదు చేశాయి. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి, ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లపై స్పష్టత లేకపోవడం వంటి కారణాలతో పసిడి ధరలు ఊపందుకున్నాయి. జనవరిలో ఆల్ టైం రికార్డ్ సృష్టించిన తర్వాత ఒకే నెలలో గోల్డ్ రేట్లు భారీగా ఈ నెలలోనే పెరిగాయి. దీంతో కొనుగోలుదారులు ఎక్కువ ఖర్చు పెట్టాల్సి వస్తోంది. త్వరలోనే పెళ్లిళ్ల సీజన్ మళ్లీ మొదలుకానుంది. ఈ క్రమంలో బంగారం ధరలు పెరుగుతుండటంతో కొనుగోలు చేయాలనుకునేవారు నిరాశ చెందుతున్నారు. గత వారం రోజుల్లో బంగారం, వెండి ధరలు ఎంత పెరిగాయనేది ఇప్పుడు చూద్దాం.

### వారం రోజుల్లో ఎంత పెరిగాయంటే..?

భారత బులియన్ మార్కెట్లో ఆగస్ట్ 1వ తేదీన 1 గ్రాము 24 క్యారెట్ల బంగారం ధర రూ.14,422 వద్ద మొదలైంది. ఇక ఆగస్ట్ 4న స్వల్పంగా తగ్గి రూ.14,400కి చేరుకోగా.. ఆగస్ట్ 8 నాటికి మళ్లీ పెరిగింది. ఇవాళ 1 గ్రాము బంగారం ధర రూ.15,235 వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ల విషయానికొస్తే .. ఆగస్ట్ 1న రూ.13,220 వద్ద ఉండగా.. ఆగస్ట్ 8 నాటికి రూ.13,965కి చేరుకుంది. ఇక ఆగస్ట్ 1న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,44,610 వద్ద ఉండగా.. ఆగస్ట్ 8 నాటికి రూ.1,52,350కి చేరుకుంది. వారం రోజుల్లో ఏకంగా రూ.7,740 మేర పెరిగింది.



### నేడు బంగారం ధరలు ఇలా..

హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,52,350 వద్ద ట్రేడవుతోంది. ఇక 22 క్యారెట్ల ధర రూ.1,39,650 వద్ద కొనసాగుతోంది చెన్నైలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,51,640 వద్ద కొనసాగుతుండగా.. 22 క్యారెట్ల ధర రూ. 1,39,000గా ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,52,550గా ఉండగా.. 22 క్యారెట్ల ధర చూస్తే రూ.1,39,850 వద్ద కొనసాగుతున్నాయి. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,52,350 వద్ద ట్రేడవుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,39,650గా ఉంది.

### వెండి రేట్లు ఎలా ఉన్నాయంటే..?

బెంగళూరులో ఇవాళ కేజీ సిల్వర్ ధర రూ.2.45 లక్షల వద్ద కొనసాగుతోంది. ఇక చెన్నైలో కేజీ వెండి ధర రూ.2.50 లక్షలుగా ఉంది. హైదరాబాద్‌లో రూ.2,49,900 వద్ద ట్రేడవుతోంది.

# ప్లాస్టిక్ కరెన్సీపై కేంద్రం క్లారిటీ.. ఇక పేపర్ నోట్లు బంద్




భారతీయ రిజర్వ్ బ్యాంక్ త్వరలోనే దేశంలో ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. దీనికి కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదం తెలపడంతో, పాలిమర్‌తో కూడిన ప్లాస్టిక్ నోట్ల ముద్రణకు సంబంధించి అంతర్జాతీయ కంపెనీల నుంచి టెండర్లను ఆహ్వానిస్తోంది. అయితే ఈ వార్తలు వెలువడినప్పటి నుంచి ప్రజల్లో ఒకే రకమైన ఆందోళన మొదలైంది. ప్లాస్టిక్ నోట్లు వస్తే ప్రస్తుతం చలామణిలో ఉన్న కాగితపు కరెన్సీ నిలిపివేస్తారా? అనే ప్రచారం ఊపందుకుంది. ఈ సందేహాలు, ఊహాగానాలపై కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి స్పష్టతనిచ్చారు. ప్రస్తుతం అమల్లో ఉన్న పేపర్ కరెన్సీ నోట్లను నిలిపివేసే ఆలోచన గానీ, ప్రతిపాదన గానీ ప్రభుత్వం వద్ద లేదని ఆయన తేల్చి చెప్పారు. ప్లాస్టిక్ నోట్లు అందుబాటులోకి వచ్చిన తర్వాత కూడా పాత కాగితపు కరెన్సీ యథావిధిగా చలామణిలో ఉంటుందని, ప్రజలు తమ దగ్గరున్న డబ్బును మార్చుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పౌరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఆర్బీఐ మొదటగా ప్రయోగాత్మకంగా రూ.10, రూ.20 విలువైన ప్లాస్టిక్ నోట్లను పైలట్ ప్రాజెక్ట్ కింద మార్కెట్లోకి తీసుకొచ్చేందుకు సిద్ధమవుతోంది. దేశంలోని భిన్నమైన వాతావరణ పరిస్థితులు, ప్రజల వినియోగ తీరును పరిశీలించేందుకు గాను పరిమిత సంఖ్యలోనే వీటిని తయారు చేస్తారు. ఈ ప్రయోగం విజయవంతమైతే భవిష్యత్తులో ఇతర డినామినేషన్లలో కూడా ప్లాస్టిక్ నోట్లను ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటికే ఆర్బీఐ నోట్ ముద్రణ సంస్థ కోట్లాది పాలిమర్ షీట్ల కోసం గ్లోబల్ టెండర్లు పిలిచింది. కాబట్టి పాత నోట్లు బ్యాన్ అవుతాయనే ప్రచారాన్ని నమ్మవద్దని అధికారులు సూచిస్తున్నారు.

## ఎండిన తులసి మొక్కలను పడేస్తున్నారా ఇలా వాడండి



తులసి మొక్క ప్రతీ ఒక్కరి ఇంట్లో ఉండాల్సిన మొక్క. ఇది సంప్రదాయమైన మొక్క. తులసిలో ఎన్నో పోషకాలు నిండి ఉన్నాయి. ఆయుర్వేద పరంగా కూడా తులసిని ఉపయోగిస్తూ ఉంటారు. తులసి మొక్క నుంచి ఆక్సిజన్ రిలీజ్ అవుతూ ఉంటాయి. తులసిని ఎలా తీసుకున్నా కూడా శరీరానికి పోషకాలు అందుతాయి. ఒక్కోసారి ఇంట్లో ఒక్కోవైపు తులిసి మొక్క అనేది ఎండిపోతూ ఉంటుంది. దీంతో చాలా మంది వీటిని తీసి పారేస్తూ ఉంటారు. అలా పడేయకుండా ఎండిపోయిన తులసి మొక్కను కూడా ఉపయోగించుకోవచ్చు. ఆరోగ్యాన్ని పెంచుకునేందుకు యూజ్ చేయవచ్చు. మరి అదెలాగో ఇప్పుడు చూద్దాం.

**తులసి ఆకులు:** ఎండిపోయిన తులసి ఆకుల్ని పడేయకుండా వాటిని చాలా రకాలుగా ఉపయోగించవచ్చు. ఎండిన తులసి ఆకుల్ని శుభ్రంగా కడిగి.. ఎండలో ఎండే దాకా మళ్లీ ఆరబెట్టండి. లేదంటే ఫ్యాన్ కింద అయినా ఆరబెట్టవచ్చు. ఆరిన తర్వాత వీటిని మిక్సీలో వేసి పౌడర్‌లా చేసుకోవాలి. ఈ పొడితో హెర్బల్ టీలు తయారు చేసుకోవచ్చు. మరుగుతున్న నీటిలో ఈ పొడి వేసి మరిగించి.. ఆ నీటిని తాగవచ్చు. తేనె కూడా మిక్స్ చేసుకోవచ్చు. ఈ టీ తాగడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది బాగా పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లు త్వరగా ఎటాక్ కాకుండా ఉంటాయి.

**ఎరువుగా:** మొక్క ఎండిపోతే పారేయకుండా దాన్ని ఇతర వాటికి ఎరువుగా ఉపయోగించవచ్చు. తులసి ఆకుల్ని వేరు చేసి చేతులతో బాగా నలపాలి. ఇప్పుడు ఈ పొడిని మీ ఇంట్లో పెంచుకునే మొక్కల మొదట్లో వేయండి. ఇలా వేయడం వల్ల భూమికి సారం అనేది పెరుగుతుంది. మొక్కలు బాగా గ్రోత్ అవుతాయి.

**కొత్త మొక్క:** ఎండి తులసి మొక్కల్లో ఉండే విత్తనాలను సేకరించి కొత్త మొక్క తయారు చేసుకోవచ్చు. ఎండిన మొక్క నుంచి తులసి విత్తనాలను వేరు చేసి.. అదే కుండీలో పక్కకు చల్లండి. నీరు పోస్తూ ఉండండి. ఇలా చేయడం వల్ల కొత్త తులసి మొక్కలు వస్తాయి. అదే విధంగా తులసి మొక్క కాండాలను పారేయకుండా ఎండలో చక్కగా ఆరబెట్టండి. అవి బాగా ఎండిన తర్వాత వాటిని ఓ కవర్‌లో పెట్టి.. హెూమాలు, పూజలకు ఉపయోగించవచ్చు. ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు బాధ్యత వహించదు.

## తెలంగాణలో విరబూసిన కుంకుమ పువ్వు




కుంకుమ పువ్వు ఒకరకమైన ఖరీదైన సుగంధ ద్రవ్యము. కుంకుమ పువ్వును ఇంగ్లీషులో శాఫ్రాన్ ఫ్రాన్ అంటారు. ఇది జాఫరాన్ అనే అరబిక్ పదం నుంచి వచ్చింది. అరబిక్‌లో జాఫరిన్ అంటే పసుపు అని అర్థం. కుంకుమ పువ్వు అందించే మొక్కలను ప్రత్యేకంగా పెంచుతారు. పువ్వు మధ్య ఉండే రేణువులను తీసి కుంకుమ పువ్వు తయారు చేస్తారు. ఒక కిలో కుంకుమపువ్వు తయారు చేయాలంటే కనీసం రెండు లక్షల పూలు అవసరమవుతాయి. అందుకే వీటి ధర చాలా అధికంగా ఉంటుంది. అందుకే దీనిని బంగారంలాగా తులాల లెక్కన సేల్ చేస్తారు. కుంకుమ పువ్వు రుచికి కొద్దిగా చేదుగా, తియ్యగా వుంటుంది. కుంకుమపువ్వు%ఔ% పేరు వినగానే కాశ్మీర్ గుర్తుకొస్తుంది. ఎందుకంటే మనదేశంలో ఇది కేవలం అక్కడ మాత్రమే పండుతుంది. కానీ నిజానికి దీని స్వస్థలం దక్షిణ ఐరోపా. అక్కడ నుంచే వివిధ దేశాలకు విస్తరించింది. గ్రీసు, స్పెయిన్, ఇరాక్, ఇటలీ, సిసిలీ, టర్కీ, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాల్లో దీన్ని ఎక్కువగా పండిస్తారు. అయితే అన్నింటిలోకీ కాశ్మీరీ కేసర్ నాణ్యమైనది. మనదేశంలో ఉత్తరాది రాష్ట్రాల్లో దీనిని 'కేసర్' అంటారు. కుంకుమ పువ్వు పండాలి అంటే వాతావరణంలో అధిక తేమ అస్సలు ఉండకూడదు. మట్టి గుల్లగా ఉండాలి, అత్యధికంగా ప్రకృతిసిద్ధమైన ఎరువులు వాడాలి, వర్షపాతం తక్కువగా ఉండాలి. దుంప నాటిన రెండు నెలలకే పుష్పాలు పూస్తాయి. శీతాకాలం చివరలో కుంకుమ పువ్వు పంట కోతకు వస్తుంది.

## గులాబీ దళపతి ఎందుకు సైలెంట్ అయ్యారు జనంలోకి మాజీ సీఎం రాక అప్పుడేనా




కేసీఆర్ రాజకీయ వ్యూహాల్లో మౌనానిది కీలక పాత్ర. ఆయన కీలకమైన విషయాల్లో మౌనంగా ఉంటారు. సరైన సమయం చూసి ఎంటర్ అవుతారు. మరి ఇన్ని ఇష్యూస్ ఉన్నా కేసీఆర్ రియాక్ట్ కాకపోవడానికి కారణం ఏంటి..? అధికార పార్టీకి టైమ్ ఇస్తున్నారా..? సమయం కోసం ఎదురు చూస్తున్నారా..? అన్న చర్చ తెలంగాణ వ్యాప్తంగా సాగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్లమెంట్ ఎన్నికల ప్రచారం మినహా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడూ బయటకు రాలేదు. మధ్యలో ఒక్కసారి మాత్రం తెలంగాణ భవన్ లో సమావేశం ఏర్పాటు చేసి శాసనమండలి నేతగా మధుసూదనాచారిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఇక ప్రజా సమస్యల విషయంలో, ప్రభుత్వం వ్యతిరేకతపై, ఇప్పటివరకు ఈ తెలంగాణలో హాట్ హాట్ గా ఉన్న హైడ్రా, మూసి పరివాహక బాధితులు, రైతులు, రుణమాఫీ ఇలా ఏ అంశం లోను కనీసం ప్రెస్ నోట్ కూడా విడుదల చేయలేదు. తెలంగాణలో ఎంత రచ్చ జరుగుతున్న ఆయన మాత్రం ఫామ్ హౌస్ కే పరిమితవయ్యారు. ఇందుకు కారణం కొత్తగా ఏర్పాట ప్రభుత్వానికి కనీసం ఏడాదైనా సమయం ఇవ్వాలని ఆయనే మొదట్లోనే చెప్పారు. పార్టీ నేతలు కూడా కేసీఆర్ బయటకు రావాలని ప్రజల తరపున నిలబడాలని ప్రజలు కోరుకుంటున్నా ఆయన మాత్రం ప్రభుత్వం హనీమూన్ పీరియడ్ అయిపోయిన తర్వాతే ఆయన మాట్లాడతారు అంటూ చెప్పుకొచ్చారు. గత ఏడాది డిసెంబర్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఈ డిసెంబర్ తో ప్రభుత్వానికి వన్ ఇయర్ కంప్లీట్ అవుతుంది. దీంతో కెసిఆర్ ప్రజలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇందుకోసం ఏర్పాట్లు కూడా చేస్తున్నాయి. ఇప్పటికే పార్టీ చేపడుతున్న కార్యకలాపాల్లో కేసీఆర్ బ్యాక్ గ్రౌండ్ లో విహాత్మకంగా వ్యవహరిస్తున్న%ఔ% ఇకపై ఫ్రంట్ రోలో నిలబడబోతున్నారని పార్టీ నేతలు చెప్తున్నారు. రైతుల సమస్యల నుంచి గ్రేటర్ హైదరాబాద్లో హైడ్రా కూల్చివేతల వారికి ప్రతి అంశంపై కేసీఆర్ డిసెంబర్ లో స్పందించబోతున్నారు. కేవలం ప్రెస్ మీట్ కె పరిమితం కాకుండా ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాల్లోనూ పాల్గొననున్నారు. జిల్లా యాత్రలు కూడా చేయబోతున్నట్లు సమాచారం. డిసెంబర్లో కేసీఆర్ పూర్తి రాష్ట్రస్థాయి కమిటీతోపాటు, జిల్లా మండల కేంద్రాల్లోనూ పార్టీ కమిటీలను నియమిస్తారు. అనేక ఆందోళన కార్యక్రమాలకు రూపకల్పన చేసి ఆయనే స్వయంగా పాల్గొనబోతున్నారు. ఒక ఏడాది కాలంగా కేసీఆర్ స్పీచ్ లను మిస్ అయిన తెలంగాణ ప్రజలకు ఇక డిసెంబర్‌లో ఫుల్ మీల్స్ ఉండబోతున్నట్లు తెలుస్తోంది.

## మీ ధమనులు శుభ్రంగా ఉన్నాయా లేదా ఇలా నిర్ధారించుకోండి



గుండె మానవ శరీరంలో ముఖ్యమైన అవయవం. గుండె పనితీరును బట్టే మనిషి ఆయుష్షును నిర్ణయిస్తారు. నేటి కాలంలో గుండెకు రక్తం సరఫరా సరిగా లేక గుండె ఆగిపోవడం వల్ల సంభవిస్తున్న మరణాలే ఎక్కువ ఉంటున్నాయి. అసలు గుండెకు రక్తం సరఫరా కావడంలో ఆటంకాలు ఎందుకు ఏర్పడతాయి? దీని వెనుక ఉన్న కారణాలు ఏంటి? గుండెకు రక్తం సరఫరా చేసే ధమనులు శుభ్రంగా ఉన్నాయా లేదా ఎలా తెలుస్తుంది? తెలుసుకుంటే..

### ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఉండాలంటే ఇలా చేయండి..!

గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనులు ఇరుకైనప్పుడు లేదా అడ్డంకిగా మారినప్పుడు, కరోనరీ ఆర్టరీ డిసీజ్ అని పిలవబడే హార్ట్ బ్లాకేజ్ సమస్య వస్తుంది. ఈ సమస్య ప్రధానంగా కొవ్వు నిల్వలు, కొలెస్ట్రాల్, ఇతర పదార్థాల చేరడం వల్ల ధమని గోడలలో ఫలకాలు ఏర్పడతాయి. ఈ ఫలకాలు గట్టిపడటం, చీలిపోవడం వంటివి జరగడం వల్ల గుండె కండరాలకు రక్త ప్రసరణను తగ్గుతుంది. దీని వల్ల ఛాతీలో నొప్పి, శ్వాస ఆడకపోవడం వంటి సమస్యలు ఏర్పడతాయి. ఇలా ఏర్పడే సమస్యను ఆంజినా అని అంటారు. ఈ సమస్య ఉన్నవారిలో గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.హార్ట్ బ్లాక్‌ను గుర్తించడం చాలా కష్టంగా ఉన్నప్పటికీ, కొన్ని లక్షణాల ద్వారా ధమనులలో అడ్డంకులు ఉన్నాయా లేదా అనే విషయం తెలుసుకోవచ్చు..

హార్ట్ బ్లాక్‌లను వాటి తీవ్రత ఆధారంగా వర్గీకరించవచ్చు. మూడు స్థాయిల అడ్డంకులు ఉన్నాయి..

కొలెస్ట్రాల్ పెరిగితే శరీరంలో కనిపించే లక్షణాలు ఇవే..!

### ఫస్ట్-డిగ్రీ హార్ట్ బ్లాక్..

ఇది మొదటి స్థాయి హార్ట్ బ్లాక్.. దీనికి ఎక్కువ వైద్య చికిత్స అవసరం ఉండకపోవచ్చు. రోగులు ఈ స్థాయిలో ఎటువంటి లక్షణాలు లేకుండా జీవితాన్ని గడపుతారు. ఇది %జుజ+%లో తెలుస్తుంది.

### సెకండ్-డిగ్రీ హార్ట్ బ్లాక్..

ఇందులో విద్యుత్ సంకేతాలు గుండెలోని అన్ని గదులకు చేరవు. గుండె సాధారణ వేగంతో కొట్టుకోవడంలో సహాయపడటానికి పేస్‌మేకర్ అవసరం కావచ్చు.

### థర్డ్-డిగ్రీ హార్ట్ బ్లాక్..

ఇందులో జఠరికలు, కర్ణిక మధ్య కమ్యూనికేషన్ ఉండదు. ఇది చాలా తీవ్రమైన స్థాయి. ఇది మెడికల్ ఎమర్జెన్సీగా కూడా మారవచ్చు.

జాగ్రత్త.. ఈ సమస్యలున్న వారు పసుపు పాలు తాగకూడదు..!

### హార్ట్ బ్లాకేజ్ రాకూడదంటే..

జీవనశైలి మార్పుల ద్వారా గుండె ఆగిపోవడాన్ని నివారించవచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం, శారీరక వ్యాయామం, రోజంతా చురుగ్గా ఉండటం. బరువును నియంత్రణలో ఉంచుకోవడం వల్ల గుండె సంబంధ సమస్యలను అధిగమించవచ్చు.

## కపుల్స్ తక్కువ ధరతో సందర్శించడానికి బెస్ట్ దేశం థాయిలాండ్ మరోలోకానికి తలుపులు తెరచినట్లే


సెలబ్రిటీల నుంచి సామాన్యుల వరకూ దేశ విదేశాల్లో అందమైన ప్రదేశాలను సందర్శించాలని కోరుకుంటారు. అలా భారతీయులు విదేశాలకు వెళ్ళాలనుకుంటే థాయిలాండ్ బెస్ట్ ప్లేస్. తాజాగా ప్రముఖ నటి ఫ్యాషన్ డిజైనర్ షామా సికందర్ తన భాగస్వామితో కలిసి థాయిలాండ్‌లోని కొన్ని ప్రదేశాలను అన్వేషిస్తుంది. మీరు కూడా మీ భాగస్వామితో కలిసి విదేశాలలో సందర్శించడానికి వెళ్లాలనుకుంటే.. థాయిలాండ్ కూడా దీనికి ఉత్తమ ఎంపిక. ఇక్కడ మీరు మీ భాగస్వామితో కలిసి ఈ ప్రసిద్ధ స్థలాలను అన్వేషించవచ్చు. ఆ అందమైన ప్రదేశాల గురించి తెలుసుకుందాం ప్రముఖ భారతీయ నటి ఫ్యాషన్ డిజైనర్ షామా సికిందర్ ప్రస్తుతం తన భర్త జేమ్స్ మిల్లిరోన్‌తో కలిసి థాయిలాండ్‌లో విహారయాత్ర చేస్తోంది. తన సోషల్ మీడియాలో ఓ పోస్ట్ షేర్ చేసింది. ఈ చిత్రంతో పాటు పచ్చని అడవిలో దాగి ఉన్న ఈ పురాతన దేవాలయం చియాంగ్ మాయిని కనుగొనడం మరొక కాలంలో వెళ్ళడానికి డోరీ తీసినట్లు అనిపిస్తుందనే క్యాప్షన్ ఆ పోస్ట్ కు జత చేసింది. మీరు కూడా తక్కువ ధరలో అందమైన థాయిలాండ్ టూర్ ను ఎంజాయ్ చేయవచ్చు. స్నేహితులతోనే కాదు మీ భాగస్వామితో కలిసి సందర్శించడానికి థాయిలాండ్ చాలా అందమైన ప్రదేశం. పెళ్లి తర్వాత విదేశాలకు వెళ్లాలనుకుంటే మీ బడ్జెట్‌లో థాయ్‌లాండ్‌కు వెళ్లేలా ప్లాన్ చేసుకోవచ్చు. ఈరోజు థాయ్‌లాండ్‌లోని కొన్ని ప్రత్యేక ప్రదేశాల గురించి ఇక్కడికి ఎక్కడికి ఎలా వెళ్లాలో పూర్తి వివరాలు తెలుసుకుందాం. ఫుకెట్‌లో సందర్శించడానికి ప్రసిద్ధ ప్రదేశాలు బీచ్‌లో మీ భాగస్వామితో కొంత ప్రశాంతంగా గడపాలనుకుంటే ఫుకెట్‌లోని పటాంగ్ బీచ్‌కి వెళ్లవచ్చు. ఇక్కడి సహజ దృశ్యం చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. అందమైన బీచ్‌లు, రోడ్లు, మార్కెట్‌లతో పాటు ఇక్కడ రుచికరమైన వంటకాలను కూడా ఆస్వాదించవచ్చు. అంతేకాదు మీరు సమీపంలోని స్థానిక దేవాలయాలను కూడా సందర్శించవచ్చు.ఫుకెట్‌లోని జేమ్స్ బాండ్ ద్వీపం థాయిలాండ్‌లోని ఫుకెట్ నగరానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫాంగ్ న్గా బేలో ఉంది. స్థానిక ప్రజలలో దీనిని కో తపు అని కూడా పిలుస్తారు. మీరు ఫుకెట్ నుండి స్పీడ్ బోట్ లేదా పెద్ద పడవ ద్వారా ఇక్కడకు చేరుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రదేశం సున్నపురాయి రాళ్లకు చాలా ప్రసిద్ధి చెందింది. ఇది ఆకుపచ్చ రంగులో భిన్నంగా కనిపిస్తుంది.చియాంగ్ మాయి మీరు థాయిలాండ్ లోని చియాంగ్ మాయి సందర్శనానికి బెస్ట్ ప్లేస్. ఇది థాయ్‌లాండ్‌లోని రెండవ అతిపెద్ద నగరం. గణేశ పుణ్యక్షేత్రం చియాంగ్ మాయి ఆర్కేడ్, సువాన్ డాక్ గేట్, మొంతా థాన్ జలపాతం, చియాంగ్ మై నైట్ సఫారి, ఆంగ్‌కేవ్ రిజర్వాయర్, వాట్ ఫా లాట్ హైక్ (సన్యాసుల మార్గం), వాట్ సువాన్ డాక్, తా ఫా వాకింగ్ స్ట్రీట్, వాట్ చియాంగ్ మాన్ యు వంటి అనేక ప్రదేశాలు ఉన్నాయి. ఈ నగరం ట్రిప్ కూడా ఎంతో మధురమైన జ్ఞాపకంగా మారుతుంది.



### థాయ్‌లాండ్‌లో సందర్శించడానికి ప్రసిద్ధ ప్రదేశాలు

ఇవి మాత్రమే కాదు మీరు గ్రాండ్ ప్యాలెస్, ఎలిఫెంట్ నేచర్ పార్క్, టైగర్ కింగ్‌డమ్, చియాంగ్ రాయ్ వైట్ టెంపుల్, ఫాంగ్ న్గా బే, సఫారీ వరల్డ్, బ్యాంకాక్, పట్టాయా, కో ఫై ఫై, చియాంగ్ మాయి, క్రాబి, అయుతయ, కో స్యామ్యూయి, హువా హిన్‌లను కూడా సందర్శించవచ్చు. కాంచనబురి, థాయ్‌లాండ్‌లోని కావో సామ్ రోయ్ యోట్ నేషనల్ పార్క్, సుఖోథాయ్, దోయి సుతేప్ వంటి ప్రదేశాలను కూడా సందర్శించవచ్చు.

## రోజుకు ఒక గుప్పెడు తిన్నా ఊహించలేనన్ని బెనిఫిట్స్



పెసరట్టు తిన్నవాళ్లకే తెలుస్తుంది.. ఆ రుచి ఏంటో.. పెసరట్టు ఉండే రుచే వేరు. అల్లం, పచ్చి మిర్చి వేసి, కొద్దిగా ఉప్మా పెట్టి.. నెయ్యి వేసి దోరగా కాల్చుకుని తింటే.. తిన్నవాళ్లు ఆహా అంటారు. చెబుతుంటేనే నోట్లో నీళ్లు ఊరుతున్నాయి. అంత రుచిగా ఉంటుంది పెసరట్టు. పెసరట్టుకు మరే పోటీ లేదు. ఇంతకు ముందు రోజుల్లో వారంలో రెండు సార్లు అయినా పెసరట్లు వేసేవారు. కానీ ఇప్పుడు వీటిని పెద్దగా ఎవరూ తినడం లేదు. పెసలు ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో శరీరానికి కావాల్సిన పోషకాలు చాలానే లభిస్తాయి. పెసలతో వడలు వేసినా చాలా రుచిగా ఉంటాయి. ఉడకబెట్టి గుగ్గిళ్ల రూపంలో తీసుకున్నా టేస్టీగానే ఉంటాయి. గ్యాస్ అని చాలా మంది వీటిని పక్కన పెట్టేశారు. కానీ ఇవి ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. ప్రతి రోజూ ఉడకబెట్టినవి ఓ గుప్పెడు తిన్నా చాలా మంచిది. పెసలు తినడం వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**పెసల్లో ఉండే పోషకాలు:** విటమిన్లు బి2, బి3, బి5, బి6, బి1, ఐరన్, కాపర్, ఫాస్ఫరస్, ఫొటాషియం, ఫోలేట్, మాగనీస్, జింక్, ఫైబర్, సెలీనియం వంటి పోషకాలు లభిస్తాయి.

రోగ నిరోధక శక్తి: పెసలు తింటే శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. ఇమ్యూనిటీ స్ట్రాంగ్‌గా ఉంటే ఎలాంటి వ్యాధులు వచ్చినా తట్టుకుంటారు. అలసట, నీరసం దరి చేరకుండా ఉంటాయి. రోగాలతో పోరాడే శక్తి లభిస్తుంది. సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయి.

**జీర్ణ సమస్యలు మాయం:** ప్రస్తుత కాలంలో చాలా మంది జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. అజీర్తి, మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో పెసలు చక్కగా పని చేస్తాయి. పొట్ట ఆరోగ్యాన్ని కూడా పెంచుతాయి. కడుపులో ఉండే మలినాలు, వ్యర్థాలను బయటకు పంపుతుంది.

**రక్త హీనత:** రక్త హీనత సమస్యతో ఇబ్బంది పడేవారు పెసలు తినడం వల్ల మంచి రిజల్ట్ ఉంటుంది. ఈ సమస్య లేని వాళ్లు తిన్నా ఐరన్ లోపం తలెత్తకుండా ఉంటుంది. రక్తం పడితే మనిషి ఆరోగ్యంగా ఉంటాడు.

**బ్యాడ్ కొలెస్ట్రాల్ కంట్రోల్:** పెసలు తినడం వల్ల శరీరంలో ఉండే బ్యాడ్ కొలెస్ట్రాల్ అనేది కరిగిపోతుంది. కొలెస్ట్రాల్ తగ్గడం వల్ల రక్త ప్రసరణ సజావుగా జరుగుతుంది. గుండె ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది.

**అదుపులో షుగర్ వ్యాధి:** బీపీ, షుగర్ వ్యాధులతో బాధ పడేవారు రెగ్యులర్‌గా పెసలు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. షుగర్ అనేది అదుపులోకి వస్తుంది. పెసలు తింటే రక్తంలో షుగర్ లెవల్స్ అమాంతం పెరగవు.

## చనిపోయిన 11 నిమిషాల తర్వాత బతికిన మహిళ స్వర్గం, నరకం చూసి వచ్చిందట షాకింగ్



మరణం ఎప్పుడు ఎలా వస్తుందో, మరణం తర్వాత ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. కానీ, కొందరు మాత్రం మరణం గురించి విచిత్రమైన వాదనలు చేస్తుంటారు. అలాంటిదే ఇక్కడ ఒక మహిళ కూడా ఇదే విధమైన వాదనను చేసింది. ఆ మహిళ క్లినికల్‌గా 11 నిమిషాలు చనిపోయి, తర్వాత మళ్లీ బతికినట్లు డాక్టర్లు ప్రకటించారు. అయితే తాను చనిపోయినప్పుడు స్వర్గం, నరకం రెండింటినీ చూశానని చెప్పటం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అవును మీరు విన్నది నిజమే.. అమెరికాలోని కాన్సాస్‌కు చెందిన ఓ మహిళ తాను స్వర్గాన్నే కాదు నరకాన్ని కూడా చూశానని చెప్పింది. పూర్తి వివరాల్లోకి వెళితే. 2019 లో 68 ఏళ్ల షార్లెట్ హెూమ్స్ హై బీపీతో అనారోగ్యానికి గురికావటంతో ఆసుపత్రి తరలించారు. ఆమె పరిస్థితి విషమించి అపస్మారక స్థితికి చేరుకుంది. ఆమె 11 నిమిషాల పాటు వైద్యపరంగా చనిపోయినట్లు డాక్టర్లు వెల్లడించారు. ఈ సమయంలో తాను స్వర్గానికి వెళ్లినట్లు హెూమ్స్ పేర్కొంది. అక్కడ దేవదూతలను, తన కుటుంబ సభ్యులను కలిశానని చెప్పింది. ఇది మనం ఊహించేదానికంటే చాలా అద్భుతంగా ఉంటుందని షార్లెట్ స్వర్గం గురించి వివరించింది. అక్కడ మరణించిన తన తల్లి, తండ్రి, చెల్లిని కలిసిందట. వారు చాలా ఆరోగ్యంగా 30 ఏళ్ల వయసులో ఉన్నట్లు కనిపించారని ఆమె చెప్పింది. ఈ క్రమంలోనే తాను నరకం కూడా చూశానని చెప్పింది. అక్కడ కొంతమంది నర్సులను చూశానని చెప్పింది. అక్కడ అద్భుతమైన చెట్లు, గడ్డి అన్నీ చూశాను. స్వర్గంలో తాను సువాసనగల పువ్వుల వాసన, మధురమైన సంగీతాన్ని విన్నానని చెప్పింది. ఈ అద్భుత అనుభవంతో పాటు, తాను నరకాన్ని కూడా చూశానని చెప్పింది. అంతలోనే మళ్లీ తనను ఎవరో తన శరీరంలోకి లాగబడినట్లుగా అనిపించిందని చెప్పింది. లేచి చూస్తే ఆసుపత్రి బెడ్‌లో ఉన్నట్లు తెలుసుకుంది. ఆ సమయంలో షార్లెట్ భర్త డానీ తన పక్కనే ఉన్నాడు. రెండు వారాల తరువాత పూర్తిగా కోలుకొని హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యింది. అనంతరం చాలా సంవత్సరాల పాటు ఆమె పొందిన ఈ అనుభవాల గురించి అందరితో చెబుతూనే ఉంది. చివరకు 2023, నవంబర్ 28న 72 ఏళ్ల వయసులో ఆమె చనిపోయింది. అప్పటిదాకా తాను స్వర్గం, మరణాంతర జీవితాన్ని అనుభవించినట్లు చెప్పింది. ప్రజలు ఎప్పుడూ ఆశను కోల్పోవద్దని కోరింది. ఈ విషయం గురించి డానీ ఒక షోలో వెల్లడించారు. షార్లెట్ కోమాలో ఉన్నప్పుడు ఆమె పూల గురించి మాట్లాడటం మొదలుపెట్టింది. నేను చుట్టూ చూశాను, ఆ ఆసుపత్రి రూమ్‌లో పూలు ఏమీ లేవు. అప్పుడే నాకు తెలిసింది, షార్లెట్ అప్పుడు ఈ లోకంలో లేదని తమకు అర్థమైందని చెప్పాడు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com